ఓటు హక్కు వినియోగించుకున్న కలమట కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం స్వంత గ్రామం మాతల లో పార్లమెంట్ పార్టీ తెదేపా అధ్యక్షులు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి ఆయన సతీమణి ఇందిరా ,కుమార్తె..హరికా లు తో కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలుపుతూ, శాంతియుత వాతవరణంలో ఎన్నికల జరిగేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని కొరారు.

స్వల్ప ఉద్రిక్తతల నడుమ ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

చిన్న చిన్న ఘర్షణల్లో పలువురికి గాయాలు

సాయంత్రం 9 గంటలకు 73 శాతం నమోదు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా పోలింగ్ స్వల్ప ఉద్రిక్తతల నడుమ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి ఓటర్లు ఓటేసేందుకు క్యూ కట్టారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించి ఎప్పటి కప్పుడు అధికారులకు సూచనలు ఇస్తూ సజావుగా ఎన్నిక జరిగేందుకు చర్యలు తీసుకున్నారు. పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా లో సాయంత్రం 9 గంటల సమయానికి 73 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సాయంత్రం 6 గంటలకు క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. పురుషుల ఓట్ల కంటే మహిళ ల ఓట్లు ఎక్కువ నమోదు అయ్యాయి. చిన్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు సరిచేశారు. జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు లను సమన్వయం చేస్తూ ముందుకు సాగారు . విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్ని జిల్లా లోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. జిల్లా అధికార యంత్రాంగం పోలింగ్ సజావుగా సాగేందుకు చేసిన కృషి ఫలించి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

పలు చోట్ల ఉద్రిక్తం:
పొందూరు మండలం గోకర్ణ పల్లిలో ఇరువర్గాలు మధ్య జరిగిన ఘర్షణ కొట్లాటకు దారితీయడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు, ఒకరికి స్వల్ప గాయాలు కావడం తో శ్రీకాకుళం రిమ్స్ కు తరలించి చికిత్స అందించారు. శ్రీకాకుళం రూరల్ మండలం ఇప్పిలి పంచాయితీ పరిధిలో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళు తున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ను మార్గమధ్యంలో వైసిపి వర్గీయులు అడ్డగించారు. గ్రామంలోకి వెళ్ళనీయకుండా వాహనాన్ని అడ్డుకుని ముందుకు కదలనీయలేదు. దీనితో గొండు శంకర్ వర్గీయులు వారితో సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో గొండు శంకర్ వారి తిరును నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ, వైకాపా రౌడీయిజానికి అడ్డులేకుండా పోయిందని, ఎన్నికల రోజున కూడా.. ప్రతిపక్ష అభ్యర్థినే అడ్డగించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటన్నారు. వారి అరాచక పాలనకు ఇవే చివరి రోజులు అన్నారు. గార మండలం లోని కళింగపట్నం, అరంగిపేట లో ఓటర్లు భయభ్రాంతులకు గురయ్యేలా వైసిపి వర్గీయులు వ్యవహరించి ఓటర్ స్లిప్పులు అందజేస్తున్న టీడీపీ శిబిరంపై దాడికి తెగబడ్డారు. టీడీపీ శిబిరాలను ధ్వంసం చేసి ఓటరు జాబితాలను చింపి వేశారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందిని, పోలింగ్ ఏజెంట్ల నుంచి జరిగిన ఘటనపై వివరాలు తీసుకుని ఉన్నతధికారులకు వివరించారు. శ్రీకాకుళం నగరం లోని గుజరాతీ పేటలో ఇరు వర్గాల వారు పెద్ద ఎత్తున చేరు కోవడం తో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. టీడీపీ, వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థులు చేరుకొన్నారు. విషయం తెలుసుకున్న ఎస్పీ జి ఆర్ రాధిక చేరుకొని 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేసి ఇరువర్గాల వారిని అక్కడనుండి పంపించి వేశారు.

ఆముదాలవలసలో నువ్వా... నేనా.. వైసీపీకి గాంధీ రూపంలో గండి

విశాలాంధ్ర - ఆముదాలవలస : సార్వత్రిక ఎన్నికలు నేపద్యంలో ప్రచారాలులొ దూసుకు పోయారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచా రాన్ని ముమ్మరం చేసి నప్పటికీ వారి బాటలోనే స్వతంత్ర అభ్య ర్థి గాంధీ కూడా ప్రధాన పార్టీలకు తగ్గకుం డా ప్రచారంలో దూకుడు ప్రదర్శించారు. తన సొంత మండలం పొందూరులో గాంధీ పాగా వేసేందుకు ముమ్మర ప్రచారాన్ని నిర్వ హిం చారు. ఈయన ప్రచారం ద్వారా వైసీపీకి భారీ గండి పడుతుందని రాజకీ య విశ్లేషకులు అభిప్రాయపడు తున్నా రు. ఆముదాలవలస నియోజకవర్గం లోని సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు, ఆముదాల వలస పట్టణంతో పాటు మండలంలో వీరి ప్రచారాలు ముమ్మరం చేశారు. ఎన్నికల సమయం దగ్గర పడు తుండడంతో ఎవరికి వారు వినూత్న రీతి లో ప్రచారాల్ని పూర్తి చేశారు. ముని పెన్నడూ లేని విధంగా కిడ్డీ పార్టీలు, పుట్టిన రోజు పార్టీలు, పండగల పేరుతో కార్యక ర్తలను ఓటర్లను ప్రలోభ పరిచేందుకు విందులు వినోదాలు ఏర్పాటు చేశారు. అధికార పార్టీకి చెందిన సీతారాం ప్రచా రం ఆర్భాటంగా నిర్వహించారు. మొద టినుంచి టిడిపి అభ్యర్థి కూన రవికు మార్ గెలుపుపై ధీమాగానే ప్రచారాన్ని కొనసాగించారు. ప్రధాన పార్టీలకు తగ్గ కుండా స్వతంత్ర అభ్యర్థి తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో ప్రధాన పాత్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద రికీ అందినప్పటికీ అభివృద్ధి రూపంలో అధికార పార్టీకి పెద్ద గండి తగిలింది. ప్రధానంగా శ్రీకాకుళం ఆముదాలవలస ప్రధాన రహదారి వైసీపీకి పెద్ద నష్టం కలిగించబోతున్నట్లు రాజకీయ విశ్లేష కులు అంటున్నారు. ఈ రోడ్డుపై గత ఐదేళ్లలో పదుల సంఖ్యలో మరణాలు వందల సంఖ్యలో క్షతగాత్రులైన వారి కుటుంబ సభ్యులు ఆవేదన అధికార పార్టీపై అక్కసు వెళ్లగక్కుతున్నట్లు తెలు స్తుంది. దీంతో రోడ్డుపై ప్రయాణించి న అన్ని వర్గాల వారు అధికార పార్టీపై దుమ్మెత్తి పోయడం గమనార్హం. ఎంతో మంది ఆవేదన నడుమ ఎన్నికలు 20 రోజులు ఉన్నాయనగా రోడ్డు పనులు ప్రారంభించినప్పటికీ ఓటర్ లో ఏ విధ మైన మార్పు కనిపించలేదు సరి కదా ప్రజలు దీన్ని విశ్వసించటం లేదు. క్షత గాత్రులు, మృత్యువాత చెందిన కుటుం బాలు వైసీపీ పై ఆవేదనతో రగిలిపో తున్నారు. ప్రభుత్వానికి అభివృద్ధిపై బాధ్యత లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ అంశం కూడా అధికార పార్టీకి మైనస్ మార్కులు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా 2019లో సరుబుజ్జిలి మండలంలో వైసీపీకి 5000 ఓట్లు మెజా రిటీ వచ్చింది. బూర్జ మండలంలో ఎప్పటిలాగే రెండు పార్టీలు హోరా హో రీగా పోరాడుతున్నాయి. వీరిలో స్వ తంత్ర అభ్యర్థి కొన్ని ఓట్లు కైవసం చేసుకు నే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నా యి. ఈ పరిస్థితుల్లో కాస్త కోస్తా తెలుగు దేశం పార్టీ మెజారిటీ ఉండొచ్చని రాజకీ య నిపుణులు అంటున్నారు. ఆముదా లవలస మున్సిపాలిటీలో గత ఎన్నికల్లో వైసీపీకి 2300 మెజారిటీ వచ్చింది. ప్రస్తు తం అంతకు రెండింతలు ప్రతిపక్ష టీడీ పీకి పడనున్నట్లు తెలుస్తుంది. ఆముదా లవలస మండలాన్ని చూస్తే గతసారి వైసీపీకి మెజారిటీ వచ్చింది. ప్రస్తుతం రెండు వర్గాలు సరి సమానంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా పొందూరు మండలంలో ప్రథమ స్థానంలో టిడిపి ప్రతినిధి రవికుమార్ ఉండగా, ప్రధాన పోటీ ఇచ్చే వైసిపి మాత్రం టికెట్ ఆశించి స్వతంత్రంగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి గాంధీ రూపంలో తగ్గే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ వైసిపి మూడో స్థానానికి పడిపోయిన ఆశ్చ ర్యపడ్డ అవసరం లేదని రాజకీయ నిపు ణులు భావిస్తున్నారు. అదేవిధంగా గతంలో రవికుమార్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా మండలము జడ్పీ స్థానాన్ని కైవసం చేసుకుని పొందూరులో తనకంటూ ఒక స్థానాన్ని నిలదుక్కుకున్నారు. కాబట్టి పొం దూరు మండలంలో రవికుమార్ పట్టు నిలుపు కున్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే విజయవకాశాలు కోన వైపై ఊగి సలాడు తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా పోటీ అనేది ఇరు వర్గాల మధ్య రసవత్తరంగా సాగుతుంది. విజయ అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉన్నా యో తెలుసుకునేందుకు జూన్ 4వ తారీఖు వరకు వేచి ఉండాల్సి ఉంది.

మద్యం మణి పంపకాల్లో వివాదాలు... ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీలో ఉన్న 13 మంది అభ్య ర్థుల్లో కొంతమంది మద్యం మందు పంపిణీ చేస్తున్న సమయంలో కొన్నిచోట్ల వివా దాలు తలెత్తుతున్నాయి. మా వర్గానికి చెందిన వ్యక్తికి నీవు ప్రలోభ పెట్టడం ఏమిటి అని ఒకరు, వాడు మా వాడే అని ఇంకొకరు వాదనలు చేసుకుంటు న్నారు. ఇది ఇలా ఉండగా అధికార ప్రతి పక్షాలు ఓటర్లను ప్రభావితం చేసేందుకు మద్యం ముందు విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్న ప్పటికీ ఎన్నికల నిబంధనలు వీరికి ఏ మాత్రం అడ్డు కనిపించడం లేదని తెలు స్తోంది. ఎన్నికల్లో పోలీస్ బలగాలు గస్తీ కాస్తున్న ప్పటికీ వీరిని నిలువరించే సాహ సం చేయలేదని చెప్పవచ్చు. ఏది ఏమైనా సోమవారం అభ్యర్థుల భవిత వ్యం ఈవీఎంలలో భద్రం కానున్నది.

ఓటు వినియోగించుకున్న 'బగ్గు' దంపతులు

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గంలో జలుమూరు మండ లంలో మర్రివలస గ్రామంలో సోమవారం ఉమ్మడి కూటమి టిడిపి అభ్యర్థి, బగ్గు రమణమూర్తి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. బూత్ నెంబర్-10లో వున్న ఓట్లును అభ్యర్థి రమణమూర్తితో పాటు ఆయన సతీమణి, బగ్గు సుగుణమ్మ వేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి కుటుంబ పాలనకు, టిడిపి అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో చంద్రబాబు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలదే అందిమ విజయమని తెలిపారు.

ఓటు వేసేందుకు మేము సైతం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో వికలాంగ వృద్ధాప్య తదితర ప్రతి ఒక్కరు మేము సైతం ఓటు వేసేందుకు సిద్ధమని ఆయా పోలింగ్ కేంద్రాలలో సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. మేలియాపుట్టి మండలం సుందరాడ గ్రామానికి చెందిన ఓటుకు కదిలిన శతధిక వృద్దురాలు ఆంపురం ఎండమ్మ, గోవిందపురం గ్రామానికి చెందిన పెద్దింటి పోలయ్య తన భార్య సహాయంతో దబారు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించు కున్నారు. అలాగే దీనబంధుపురం గ్రామంలో వికలాంగురాలైన లోకొండా అదేమ్మ ట్రిసైకిల్ పై వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలో సోమవారం 45పోలింగ్ బూత్ లలో నిర్వహించిన సార్వ త్రిక ఎన్నికలు ప్రశాంతం గా జరిగాయి., మండలం లో 32.668 ఓటర్లు ఉండగా 53,55 శాతం ఓట్లు పోలయ్యాయి. ఓటర్లు ఉత్సాహంగా తమ ఓట్ ను వినియోగించు కున్నారు,,, వలస లో ఉన్నా ఓటర్లు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రంపంచ శాంతి కోసం పాదయాత్ర

జీహార్ యువకుడు మనీస్ రాజ్ భరత్

విశాలాంధ్ర - కవిటి : ప్రపంచ శాంతి కోసం, రేపటి తరం పౌరులు శాంతియుతంగా జీవించాలని బిహార్కు చెందిన యువకుడు మనీస్ రాజ్ భరత్ పాదయాత్ర చేపట్టారు. ఈ ఏడాది జనవరి 14న ఒడిషాలోని పూరి పాదయాత్ర చేపట్టారు. నాలుగు నెలలుగా వివిధ గ్రామా లకు చేరుకుని సోమవారం కొజ్జిరియా జాతీయ రహదారి వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతికి కోసం ప్రజలతో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఒకరి పట్ల ఒకరు ప్రేమానురాగాలతో జీవించి ప్రపంచ శాంతికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ పాదయాత్ర మరో మూడేళ్ల పాటు కొనసాగుతుందని దేశ వ్యాప్తంగా తిరిగి నేపాల్ దేశంలోని పసుపతి నగరంలో ముగిస్తానని తెలిపాడు.

ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలంలో సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్‌లో చిన్నపాటి తోపు లాట్లు మినహా ప్రశాంతంగా పోలింగు జరిగింది. మండలంలోని సీతానగరం, ఎం మరువాడ, మూలపేట పోలింగ్ కేంద్రాల్లో ఏవీఎంలు కొంత సేపు మొరాయించడంతో పోలింగ్‌కు అంతరాయం కలిగింది. తరువాత ఈవీయంలో బాగు చేసి యథా విధంగా పోలింగ్ కొనసా గించారు. మండలంలో పోలింగ్ ఎండ తీవ్రతకు మందకొడుగా సాగాయి సాయంత్రం ఎండ తీవ్ర తగ్గడంతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి బారులు తీరారు. అయితే పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వెళ్లిన ఓటర్లకు చాలాసేపు ఓటు వేయడానికి నిలబడ వలసి, నిరీక్షించవలసిన వచ్చింది. పోలింగ్ కేంద్రాల్లో. పోలింగ్ సిబ్బంది సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ నిర్వహణలో ఆలస్యం చోటుచేసుకుంది. ఎన్నికలు పగడ్బందీగా నిర్వహిం చేందుకు ప్రత్యేక బలగాలతో సమస్యాత్మకమైన గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు కేంద్రాల్లో టెంటులు వేసినప్పటికీ ఓటర్లు బార్లు తీయడంతో పలు అనేక ఇబ్బందు పడ్డారు. సంతబొమ్మాళి మండల కేంద్రంలో ఉన్న ఎన్నికల కేంద్రానికి టెక్కలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పరిశీలించారు. మండల మొత్తంగా జరిగిన ఓటింగ్ సాయంత్రం ఐదు గంటల సమయానికి 71 శాతం పోలింగ్ నమోదునట్లు అధికారులు తెలిపారు.

పలాస నియోజకవర్గంలో 69 శాతం పోలింగ్ ప్రశాంతం

మొరాయించిన ఇవిఎంలతో ఓటర్లు ఇక్కట్లు

ఓటును వినియోగించుకున్న టీడీపీ, వైసీపీ అభ్యర్థులు

విశాలాంధ్ర-పలాస/ మందస : పలాస నియోజకవర్గం 2024 సార్వత్రిక ఎన్నికలు స్వల్ప ఘర్షణ సంఘటన మినహా ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. పలాస నియోజకవర్గానికి సంబంధించిన 284 పోలింగ్ కేంద్రాల్లో 2,18,208 ఓట్లుకు గాను పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీ, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ బూతుల వద్దకు ఓటర్లు చేరుకున్నారు. తమ ఓటును వినియోగించుకునేందుకు పలాస నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి, టీడీపీ అభ్యర్థులు డాక్టర్ సీదిరి అప్పలరాజు, గౌతు శిరీషా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలతో కలిసి క్యూ లైన్‌లో నిల్చోని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డాక్టర్ సీదరి అప్పలరాజు వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామంలో, టిడిపి అభ్యర్థి గౌతు శిరీషా పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా ఎక్కడా, ఎటువంటి సంఘటనలు జరగకుండా కాశీబుగ్గ డిఎస్పీ, సిఐలు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. పలాస నియోజకవర్గంలో 69శాతం పోలింగ్ నమోదైంది.

విశాలాంధ్ర-మందస: మందస మండలంలో సోమవారం జరిగిన పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మండలంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలంలో చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు బారులు తీరారు. అక్కుపల్లి, బాతుపురం, డోకులపాడు, వజ్రపుకొత్తూరు, నగరంపల్లి గ్రామాల్లో భారీగానే పోలింగ్ అయింది.

స్వల్ప ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతం

5గంటలకు 77.29 శాతం జరిగిన పోలింగ్

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో స్వల్ప ఘర్షణలు మినహా సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 7గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైన దగ్గర నుండి ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. మండలంలో సుమారు 75 నుండి 156 పోలింగ్ స్టేషన్లలో 65వేలు ఓటర్లు ఉండగా, సాయంత్రం 5గంటలకు సుమారు 71.46శాతం ఓటింగ్ జరిగిందని ఎన్నికల అధికా రులు తెలిపారు. మండలంలో పెద్ద బొరిగివలస గ్రామంలో పోలింగ్ బూత్ నెం-142వద్ద వైసిపి, టిడిపి పార్టీల మధ్య జరిగిన ఘర్షణను సిఐ, బి.ప్రసాదరావు, ఎస్.ఐ, బి.అశోక్‌బాబు చెల్లాచెదురు చేసి, పోలింగ్ సెంటర్ వద్ద పెద్ద సంఖ్యలో వున్న క్యూలైన్లను సరిచేసి, ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించాలని ఓటర్లును కోరారు. అలాగే మండలంలో పోతయ్యవలస, గోపాలపెంట గ్రామాల్లో టిడిపి, వైసిపి పార్టీలకు చెందిన నాయకుల మధ్య ఏర్పడిన ఘర్షణలను సి.ఐ, బి.ప్రసాదరావు బృందం చెల్లాచెదురు చేశారు. అంతేకాక స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోలింగ్‌ను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, ధర్మాన కృష్ణదాస్, టిడిపి అభ్యర్థి, బగ్గు రమణమూర్తి, విశాఖపట్నం డిఐజి, విశాల్ గున్నీ పరిశీలించారు. అనంతరం శ్రీకాకుళం ఎస్పీ, జి.రాధిక ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించి, ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీస్ అధికారులకు సూచనలు చేశారు.

మొరాయించిన ఈవీఎంలు - ఇబ్బందులు పడ్డ ఓటర్లు

గంటల తరబడి క్యూలైన్లులో ఓటర్లు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : టెక్కలి నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ఒకటిరెండుచోట్ల చదురుముదురు ఘర్షనలు తప్ప అంతటా ప్రశాతంగా ముగిసాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్ విధానం ఈవీఎంలు మోరాయించటంతో మండలం జీయన్నపేట, చీపుర్లపాడు గ్రామాలతో పాటు కొన్ని చోట్ల 9 గంటలకు మరికొన్ని చోట్ల 10 గంటలకు ప్రారంభమయ్యాయి. నిమ్మాడలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. టెక్కలి లో టెక్కలి నియోజకవర్గం వైసీపీ అభ్యరి దువ్వాడ శ్రీనివాస్, సంతబొమ్మాళిలో జై భారతిపార్టీ టెక్కలి నియోజకవర్గ అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావులు వారి ఓటు హక్కును వినియోగించారు. అయితే పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో టెంట్లు వేయకపోవడంతో గంటల సమయం ఓటర్లు ఎండలో క్యూలో ఉండి నానా ఇబ్బందులు పడుతూ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరోవైపు ఉక్కపోతల మధ్య ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలు వద్ద బారులు తీరిన ఓటర్లు నానా అవస్థలు పడ్డారు. మండలం గురువెళ్ళిపేట గ్రామానికి చెందిన 101 సంవత్సరాలు నిండిన మెట్ట క్రిష్ణమూర్తి, ఆయన భార్య మెట్ట మహాలక్ష్మిలు (98 సంవత్సరాలు) వారి కుమారుడుతో కలిసి యలమంచిలిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

టీడీపీ, వైసీపీల మధ్య కొట్లాట...గోకర్ణపల్లి ఉద్రిక్తత

ముగ్గురికి తీవ్ర..ఒకరికి స్వల్పా గాయాలు

విశాలాంధ్ర - పొందూరు : మండలం గోకర్ణపల్లి గ్రామంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, వైసిపి వర్గాలు స్వల్ప తగాదాలు చోటుచేసుకుని చిలికి చిలికి గాలి వానగా మారింది. ఇరుపాక్షాల పోలింగ్ బూతు ఏజెంట్లు మధ్య జరిగిన కొట్లాటలో ముగ్గురుకి తీవ్ర ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఉదయం పోలింగ్ ప్రారంభం కాగానే జరిగిన ఘర్షణకు ప్రజల భయభ్రాంతులు చెందారు. కేకలు అరుపులు తో గోకర్ణ పల్లి గోల్లు మంటూ పురవిధుల్లో పరుగులుతీశారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు తోపులాటలతో తోచుకుంటూ సమీపంలో ఉన్న కర్రలతో టీడీపీ వర్గంవైసీపీ వారిపై దాడిచేయడంతో పలువురికి గాయాలు అయ్యాయి. ఇందులో సర్పంచ్ వర్గానికి చెందిన వైసిపి నాయకులు చింతాడ జీవరతం భాస్కర్, యతేంద్ర, సంపతిరావు సూర్యనారాయణలకు తీవ్ర గాయాలు కాగా మరొకరు స్వల్పంగా గాయపడ్డారు. దీంతో వీరిని 108 వాహనం ద్వారా శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. పోలీసుల సమక్షంలోనే దాడులకు పాల్పడ్డారంటూ సర్పంచ్ వర్గం ఆరోపిస్తున్నారు. పోలింగ్ సమయంలో తమపై కావాలనే వైసిపి వర్గం దురుసుగా ప్రవర్తించి దాడిచేశారంటూ టిడిపి వర్గం ఆరోపిస్తున్నారు.

- గంటన్నర పాటు నిలిచిన పోలింగ్... ఈ కొట్లాటతో పోలింగ్ సిబ్బందితోపాటు, ఓటర్లు భయాందోళనకు గురై పారిపోయారు. ఓటు వేసేందుకు గ్రామస్థులు భయాందోళన చెంది ఎవరూ రాకపోవడంతో సుమారు గంటన్నర పాటు పోలింగ్ నిలిచిపోయింది. ఈ కొట్లాట విషయం తెలియడంతో జేసీ నవీన్ కుమార్, డీఎస్పీ శృతి, సీఐ దివాకర్ యాదవ్ల గ్రామానికి చేరుకుని ఇరువర్గాలుతో సామరస్యంగా మాట్లాడి పోలింగ్ను పున్న ప్రారంభించారు.

కొత్తూరులో ఉదాయాన్నే బారులు తీరిన ఓటర్లు...

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంఎల్ఏ రెడ్డి శాంతి

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం నియోజిక వర్గం కొత్తూరు మండలం లో తమ ఓటు హక్కును వినియోగించు కోవ డానికి ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల ముందు బారులు తీరారు అయతే ఓటింగ్ ప్రక్రియ. కొన్ని. చోట్ల బాగా ఆలస్యం జరిగితుంది. అన్న విమర్శలు వచ్చాయి. మండలం లో మొత్తం.. 89 పోలింగ్ కేంద్రాలున్నాయి అనాధికార సమా చారం మేరకు. కొత్తూరు మండలంలో 78 నుండి 80 శాతం వరకు పోలింగ్ జరిగింది కాగా వైసిపి అభ్యర్థి. ఎంఎల్ఏ రెడ్డి శాంతి, టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావులు కొత్తూరు, పారాపురం, కుంటిభద్ర, నివగాం, మెట్టూరు మరికొన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మొత్తానికి పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

పోలింగ్ బూతుల వద్దకు పోటెత్తిన మత్స్యకారులు

ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు

విశాలాంధ్ర-పలాస : సార్వత్రిక ఎన్నికల్లో మత్స్యకార, గిరిజన, పట్టణ ప్రాంతాలు భేదాలు లేకుండా ఓటు వేయడానికి కదిలిన తీరును చూసి రాజకీయ పరిశీలకులే ఆశ్చర్యపోయారు. ప్రజలల్లో ఓటు వేయాలన్న ఆశక్తి... ఎవరినో గెలిపించాలనుకునే కోరిక వారిని ఎన్నికల కేంద్రాలకు పరుగులు తీయించింది. సోమవారం జరిగిన ఎన్నికల్లో పలాస నియోజకవర్గంలో ఉదయం 7 గంటలకే మత్స్యకార గ్రామాలన్నీ, పోలింగ్ బూతుల వద్దకు చేరు కున్నాయి. విశేషమేమింటే, స్థానిక ఎన్నికలైన పంచాయితీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో మాత్రమే ప్రవాస ఉద్దాన వాసులు ఓటు వేయడానికి గ్రామాలకు వస్తారు. శాసనసభ ఎన్నికల్లో ఏనాడు ప్రవాసాంధ్రులు వచ్చి ఓటు చేసిన సందర్భాలు లేవు, కానీ నేటి శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో పంచాయితీ ఎన్నికలకు తలదన్నే విధంగా బిలాయి, బిలాస్‌పూర్, కాండ్లా, అండమాన్, ఖరగ్‌పూర్, అస్సాం తదితర సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రవాస మత్యకారులు ఓటింగ్‌లో ఉల్లాసంగా పాల్గొనడం చెప్పుకోదగ్గ అంశం. పలాస నియోజకవర్గంలోని 284 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకే ఓటర్లు బారులు తీరారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో ఇవిఎంలు మొరాయించడం ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభమై ప్రశాంతంగా సాగింది. నియోజకవర్గంలో ఎన్నికల సరళి ప్రధాన పార్టీ వైకాపాకు అనుకూలంగా ప్రజలు ఓటింగ్ చేసినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పలాస - కాశీబుగ్గ మున్సిపాల్టీలోని 31 వార్డుల్లో వైకాపా కన్నా టీడీపీ అధిక్యంలో ఉన్నట్లు సమాచారం, అదే విధంగా పలాస మండలంలో కాంట్రగడ, కేదారిపురం, చిన్ననీలావతితో పాటు మరో రెండు గ్రామాల మినహా అన్ని గ్రామాల్లో వైకాపాకు ఓటర్లు ఆధిక్యం ఇచ్చినట్లు సమాచారం. వజ్రపుకొత్తూరు మండలంలో బాతుపురం, పల్లివూరు, పాతటెక్కలి, అమలపాడు, పూండి, డోకులపాడు గ్రామాల్లో టిడిపి స్వల్ప ఆధిక్యంలో ఉండగా రాజాం పంచాయితీ నుంచి అటు దేవునల్తాడ వరకు సుమారు 24 పంచాయితీల్లో పూర్తి ఆధిపత్యాన్ని సంపాదించినట్లు సమాచారం. ఇతర పంచాయితీల్లో టిడిపితో వైసిపీ నువ్వా, నేనా అన్నట్లు పోటీ సాగినట్లు ఓటింగ్ సరళి కనిపించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. మందస మండలంలో ఉద్దానంలో రెండు లేదా మూడు గ్రామాలు మినహా ఎక్కడ కూడా తెలుగుదేశం పార్టీ తన ఓటింగ్‌ను చూపించలేకపోయినట్లు అక్కడ పోలింగ్ సరళి కనబడుతోంది. మందస, హరిపురం, లోహరిబంద, బైరిసారంగపురం, కొత్తపల్లి, సొండిపూడి, మదనాపురం, సాబకోట, బుడార్సింగ్ , బొగాబంద తదితర పెద్ద పంచాయితీల్లో రెండు పార్టీల వైపు ఓటింగ్ జరిగినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం అభ్యర్థి గౌతు శిరీషా నియోజకవర్గంలో లక్షకు పైగా ఓట్లను కొనుగోలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఒక్కొక్క ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున్న తన అనుచరులతో అందించినట్లు తెలుస్తోంది. అలాగే వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు పోలింగ్ ముందు రోజు చేతులెత్తేసి నట్లు భోగటా. ఆయన అనుచరులు సేకరించిన కొంత డబ్బును గ్రామీణ ప్రాంతాల్లో ఓటుకు 500 నుంచి వెయ్యి రూపాయలు వరకు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా ఎన్నడూ లేని విధంగా డబ్బులు, మద్యం ఈ నియోజకవర్గంలో ఓటర్లకు రుచి చూపించడం జరిగింది.

విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజి : 2
మంగళవారం 14, మే 2024

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర - కవిటి : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును ఎమ్మెల్యే అభ్యర్థులు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటల నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం కూటమి అభ్యర్థి బెందాలం అశోక్,ఆయన సతీమణి నీలోత్పల కవిటి జూనియర్ కళాశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియ విజయ,మాజీ ఎం ఎల్ ఏ పిరియ సాయిరాజ్,కుమార్తె జాగృతి,మామయ్య పిరియ రాజారావు సోంపేటమండలం పలాస పురం గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎం ఎల్ సి నర్తు రామారావు, కుమారుడు శివాజీ కొత్త పుట్టుగ గ్రామంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పలాస రాజకీయ చరిత్రలో లేని ఎన్నికలు.. ఓటర్లు ఊహించని ఫలితాలు..!

విశాలాంధ్ర - పలాస : పలాస రాజకీయ ఎన్నికల చరిత్రలో లేని విధంగా 2024 పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలాస నియోజవర్గంలో అధికార వైసీపీ పార్టీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు, బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి గౌతు శిరీషల మధ్య నువ్వా..నేనా అన్న రీతిలో గట్టి పోటీ నెలకొంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు ఊహించని విధంగా ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా డా. సీదిరి అప్పలరాజు పోటీ చేసినప్పుడు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల, అన్ని రాజకీయ పార్టీల ఓటర్లకు ఎన్నికల ముందు ప్రత్యేకంగా తాయిలాలు, వివిధ క్యాడర్‌లో ఉన్న వారికి కూడా ప్యాకేజీలు అందజేశారు. సోమవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం డబ్బులు ఖర్చు చేయడంలో వెనుకంజ వేశారని సమాచారం. కేవలం వైసీపీగా ముద్రపడిన ఓటర్లకే నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ క్యాడర్ గ్రామాల్లో డబ్బులు పంపిణీ చేశారని తెలుస్తోంది. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ పరిధిలో 1000,500,300 రూపాయలు చొప్పున ఓటర్లకు అందజేశారు. అలాగే టిడిపి అభ్యర్థి గౌతు శిరీష తరుపున ముద్ర పడిన టిడిపి ఓటర్ లకు, టిడిపి అనుకూల వర్గాలకు, సానుభూతిపరులైన ఓటర్లకు ఓటుకు 1,000 రూపాయలు టిడిపి కార్యకర్తలు అందజేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి డా. సీదిరి అప్పలరాజు కన్న టిడిపి అభ్యర్థి గౌతు శిరీష భారీ స్థాయిలో డబ్బులు ఖర్చు చేశారని ప్రచారం జరుగుతోంది. గౌతు కుటుంబ రాజకీయ చరిత్రలో ఇంతటి భారీ స్థాయిలో డబ్బులు ఖర్చు చేయడం ఇదే మొదటిసారి అని పరిశీలకులు భావిస్తున్నారు. వైసిపి అభ్యర్థి డా.అప్పలరాజు ఎన్నికలు ముందు రోజు ఆర్థిక వనరులు ఖర్చు చేయడంలో ఎందుకు వెనుకంజ వేశారోనని నియోజవర్గంలో చర్చనీయాంశమైంది. అయితే ఈ ఎన్నికల్లో పార్టీల ముద్రపడిన ఓటర్లకే టిడిపి, వైసిపి పార్టీలు డబ్బులు పంపిణీ చేయడం వలన మిగతా వర్గాలు, తటస్థులయిన ఓటర్లు ఇతర పార్టీల అభ్యర్థులకు, నోటాకు ఓట్లు వేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, వలస ఓటర్లు అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించనున్నారని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు అనుకూలంగా ఉందని తెలుస్తుంది. అనేక పోలింగ్ కేంద్రాల్లో క్రాస్ ఓటింగ్ జరగడంతో రామ్మోహన్ నాయుడు కు ఎక్కువ ఓట్లు పోలయ్యాయని, వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ కు ఓట్లు పరంగా భారీ నష్టం జరిగిందని అంటున్నారు.ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా దాచుకున్న చోటా నాయకులకు పండగంటే పండగే...!

బాటసారులకు మజ్జిక పంపిణీ : జిల్ సేవలు వర్ణితారాహిత్యం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్ ఫౌండేషన్ జాడ.సాయి, ఉర్లం. శివతేజ సేవలు వర్ణితారాహిత్యమని, వీరి సేవలు కొనసాగాలని ఇల్సిపురం మెయిన్ రోడ్, స్థానిక అన్నపూర్ణ మెస్ వద్ద గల శ్రీ సూర్య డెంటల్ వైద్యాశాల అధినేత డాక్టర్. చౌదరి.రాజేష్ బాబు సోమవారం అన్నారు. వేసవి దృష్ట్యా నగరంలో పలు ముఖ్య కూడాలిలో గత నెల రోజుల నుండి జిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరు చేస్తున్న మజ్జిక పంపిణీ కార్యక్రమాలు ఆలోచింపజేస్తున్నాయని, ఎవరైనా ఒక రోజు, రెండు రోజులు ఇలాంటి కార్యక్రమాలు చేస్తారని, అలాంటిది ఏకధాటిగా నెల రోజుల నుండి ప్రజల దాహార్తిని తీర్చటం కష్టతరమని, ఇదొక గొప్ప వరమని, ఇందులో నన్ను కూడా భాగస్వామిని చెయ్యటం ఆనందంగా ఉందన్నారు. ఇందులో భాగంగా సుమారు నాలుగు వందల మజ్జిక ప్యాకెట్ లను అందించి బాటసారుల దాహార్తిని తీర్చారన్నారు. ఎవరైనా నిజంగా నిరుపేదలయి ఉండి, దంత సమస్యలతో బాధపడితే తప్పకుండా పూర్తి ఉచితంగా పరీక్షలు చేసి, మందులను కూడా అందిస్థానని ఈ సందర్భంగా తెలిపారు. జిల్ చేస్తున్న సేవలు విస్తృతం కావాలని, జిల్ ఫౌండేషన్ అధ్యక్షులు జాడ సాయి, జెసిఐ శ్రీకాకుళం మెయిన్ ఉపాధ్యక్ష్యులు ఉర్లం. శివతేజలను వైద్యులు రాజేష్ బాబుతోపాటు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య డెంటల్ వైద్యాశాల సిబ్బంది, జిల్ సభ్యులు అఖిల్ వర్మ, వెంకట్రావు స్థానికులు పాల్గొన్నారు.

ఖ్యాతిలో సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి

- మాతృదినోత్సవం సందర్భంగా వస్త్రాలు పంపిణీ

- వృద్ధులకు భోజనాలు అందించిన గిరిజ మహాలక్ష్మి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : మాతృ దినోత్సవం సందర్భంగా స్థానిక బొందిలీపురం వద్దగల ఖ్యాతి వృద్ధాశ్రమంలో సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితి సభ్యులు ఫలాలు, స్నాక్, వస్త్రధానం చేసి, వృద్ధాశ్రమానికి రెండు సీలింగ్ ఫ్యాన్ లను ఆదివారం అందించారు. సోమవారం సంస్థ సభ్యురాలు రిమ్స్ వైద్యాశాలలో స్టాఫ్ నర్స్ గా సేవలం దిస్తూ, రెండో ప్రక్క నిరంతర రక్తధానం చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్న గిరిజ మహాలక్ష్మి వృద్ధఆశ్రమంలో ఉండే తల్లులకు వారి కోరిక మేరకు భోజనాలను అందించి మాట్లాడుతూ మాతృదినోత్సవం రోజున మాకు సేవ చేసే బాగ్యం కలిగిందని, వృద్ధ తల్లులకు సేవలు చేస్తున్న డాక్టర్.శ్రావణికి కృతజ్ఞతలు తెలిపి, వారికి ఎం అవసరమో అడిగి తెలుసుకున్నారు. ఈ సేవకార్యక్రమమునకు సంస్థ సభ్యులు దుర్గమ్మ, అవినాష్, జగదీష్, నవీన్, భాస్కర్, రాజుయాదవ్ తదితరులు పాల్గున్నారు.

ఎచ్చెర్లలో ప్రశాంతంగా పోలింగ్

ధర్మవరంలో ఎమ్మెల్యేకు చేదు అనుభవం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎచ్చెర్ల మండలంలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అన్ని పోలింగ్ బూత్స్ వద్ద ఉదయం 7 గంటలకే ఓటర్లు బారులు తీరారు. మొదటి కాస్త మందకొడిగా పోలింగ్ సాగినా, ఆ తర్వాత ఊపందుకుంది. ఫరీద్ పేట, భగీరథీపురంలో ఈవీఎంలు మొరాయించడంతో సుమారు అరగంట సేపు పోలింగ్ ఆలస్యమైంది. ధర్మవరంలో వైసీపీ అభ్యర్థి, ప్రస్తుత శాసనసభ్యుడు గొర్లె కిరణ్ కుమార్ కు చేదు అనుభవం ఎదురైంది. మా గ్రామానికి మీ పాలనలో చేసిందేమీ లేదంటూ మహిళలు ఎదురుతిరగడంతో ఆయన అక్కడి నుంచి పలాయనం చిత్తగించారు. మత్స్యకార గ్రామాలైన డి. మత్స్యలేశం, బడివానిపేట, బుడగట్లపాలెం గ్రామాల్లో యువకులు, మహిళలు ఉత్సాహంగా ఓటింగులో పాల్గొన్నారు. పొన్నాడ, ముద్దాడ, బొంతలకోడూరు పోలింగ్ కేంద్రాల వద్ద తోపులాట, ఘర్షణలు జరగగా, పోలీసుల జోక్యంతో చల్లారింది. ఎచ్చెర్లలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి కిమిడి కళావెంకటరావు ఓటేశారు. అలాగే ఎస్ఎంపురంలో జిల్లా టీడీపీ పూర్వపు అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ చౌదరి ధనలక్ష్మి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీవీ, సినీ నటుడు షకలక శంకర్ తన స్వగ్రామమైన అరిణాం అక్కివలస లో ఓటు వేశారు. విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ తదితర వలస ఓటర్లు స్వగ్రామాలకు చేరుకుని ఓట్లేశారు. వాస్తవానికి సాయంత్రం 6 గంటలు పోలింగ్ ముగియాల్సి ఉన్నా.. పలు గ్రామాల్లో క్యూలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు ఇచ్చారు.

మందకొడిగా పోలింగ్.. 74.65 శాతం పోల్..స్వల్ప ఘటనలు మినహా ప్రశాంతం

విశాలాంధ్ర - ఆమదాలవలస : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నిక ల లో భాగంగా పోలింగ్ ప్రారంభం నుంచి మందకొడి గా ఓటింగ్ సాగిం ది.15 నెంబ ర్ పోలింగ్ బూతు అక్కు లపేట లో ఉద యం పోలింగ్ ప్రారం భంనుంచి ఈవీఎంమొరాయించింది. సాంకేతిక లోపాన్ని సరిదిద్దిన గంట తరువాత పోలింగ్ ప్రారంభమైంది. బొబ్బిలిపేట లో కూడా మొరాయించ డంతో సాంకేతిక సిబ్బంది వాటిని సరిదిద్దారు. మధ్యాహ్నం మూ డు గంటల సమయానికి 57శాతం వరకు పోలింగ్ అయింది. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత బొబ్బిలి పేట, అక్కులపేట, కుమ్మరి పేట గ్రామాల్లో ఓటర్లు క్యూ లైన్ లో ఉండటంతో పోలింగ్ పూర్తయ్యేసరికి అరగంట ఆలస్యమైంది. పోలింగ్ ముగిసే సమయానికి ఆమదాలవలస నియోజక వర్గంలో 74.65శాతం జరిగినట్లు తెలిసిం ది. 1,44,714 ఓట్లు పోలైనట్లు సమా చారం. రూరల్ ప్రాంతాల నుంచిఇంకా పూర్తి సమాచారం అందవలసి ఉంది. పోలింగ్ ఆరంభం లోనే పొందూరు మండలం గోకర్ణపల్లి లో జనరల్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రం వద్ద ఉండ టంపై చెలరేగిన వివాదములో నలుగురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారింది. వెంట నే పోలీసులు అప్రమత్తమై అప్రమత్త మై క్షతగాత్రులను రిమ్స్ ఆసుపత్రికి తర లించారు. కుద్దిరాం లో వైసిపి వర్గానికి చెందిన వ్యక్తి టిడిపికి చెం దిన వారిని గాయపరిచారు. డమ్మీ ఈవీఎం లను కేంద్ర వద్ద తిప్పడంతో వివాదం మొదలైం ది. చెదురు మదు రు ఘటనల మినహా ఎన్నికలు ప్రశాం తంగా జరిగాయి. సాయంత్రానికి పోలింగ్ శాతం మెరుగుపడే అవకా శాలు ఉన్నాయి. స్పీకర్ తమ్మినేని సీతారాం తన స్వగ్రామం తొగరాం లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. టిడిపి అభ్యర్థి రవికుమార్ ఓటు హక్కు ను పెనుబర్తి గ్రామంలో విని యోగించుకు న్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సనపల అన్నా జీ రావు ఓటు హక్కు కొర్ల కోట లో విని యోగించు కున్నా రు. వందల యాభై తొమ్మిది పోలింగ్ కేంద్రాల్లో 1,11932 ఓట్లు ఒంటిగంట సమయానికి నమోద య్యాయి. పోలీ స్ అధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్ట ర్ అధికారుల పర్యవేక్షణ చేశారు. స్వ ల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాం తంగా ముగిసింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను పార్టీల ప్రతిని ధుల సమక్షంలో సీలు వేసి ఎచ్చెర్ల మండలం చిలకపాలెం లో ఉన్న శివాని కాలేజీ స్ట్రాంగ్ రూమ్ కు ఎన్ని కల అధికారులు తరలిస్తున్నారు.

కొత్తూరులో

పోలైన ఓట్లు 4225

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం నియోజక వర్గంలో కొత్తూరు మండలంలో కొత్తూరు గ్రామంలో మొత్తం 5972 ఓటర్లకు గానూ 4225 ఓట్లర్లు తమ ఓటు హక్కు ను వినియోగించు కొన్నారు. మొత్తంగా 71% పొలింగ్ నమోదు అయ్యింది.

బారులు తీరిన ఓటర్లు ... పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు

బందోబస్తు కొరతతో చెదురుముదురు సంఘటనలు

విశాలాంధ్ర - మెళియాపుట : జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలంతా ఓటరులంతా ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలైన్ నిలబడసాగారు. అయితే కొన్నిచోట్ల ఈవీఎం మిషన్లు మొరాయించడంతో పాటు పోలీసు బందోబస్తు సైతం పోలింగ్ కేంద్రాల వద్ద అంతంతమాత్రమే ఉండడంతో పలుచోట్ల చెదురుముదురు సంఘటనలు కూడా వెలుగు చూశాయి. దీనిలో భాగంగా మర్రిపాడు సి, జాడుపల్లి, కోసమాల, కేరసింగి తదితర పోలింగ్ బూత్ లలో ఈవీఎం మిషనులు కొంత సమయం మొరాయించడంతో కొంత సమయం ఆలస్యం జరిగినట్టుగా తెలుస్తుంది. దీనబంధుపురం, అర్చనాపురం, మర్రిపాడు సి, డబారు తదితర గ్రామాలలో నిర్ణీత సమయము కంటే తొందరగానే ఆయా కేంద్రాలలో 80, 90 శాతం వరుకు పోలింగ్ జరిగినట్టుగా తెలుస్తుంది. జలకలింగపురం, నేలబొంతు, చింతల పోలూరు, తదితర గ్రామాలలో పోలింగ్ స్టేషన్ లలో పోలింగ్ కొంత మందకొడిగా జరుగగా, చాపర నెలబొంతు, మాకనపల్లి, బాణాపురం, జాడుపల్లి, గోప్పిలి, కరజాడ, దగ్గర్లో చెదురు మదరు సంఘటనలు జరిగినట్లు తెలుస్తుంది. చాపరలో ప్రజా ప్రతినిధి అనుచరుడు పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లడంతో అక్కడున్న స్థానికులు మీకు ఇక్కడ ఏం పనని ప్రశ్నించడంతో కొంత వాగ్వాదం జరగడంతో తరువాత పోలీసులు అక్కడికి చేరుకొని అక్కడ ఉన్న పలువురుపై లాఠీచార్జి చేసినట్టుగా తెలుస్తుంది. పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో పోలీస్ సిబ్బంది లేకపోవటం వల్ల గ్రామాలలో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు కనిపిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. నేలబొంతు పోలింగ్ కేంద్రానికి స్థానిక తహసిల్దార్ జానకమ్మ సందర్శించి ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కిందిస్థాయి సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

తోపులాట కోట్లాట సంఘటనల తప్పా అంతా ప్రశాంతమే

విశాలాంధ్ర - పొందూరు : మండలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా పలు చోట్ల కొట్లాటలు, తోపులాటలు, వివాదాలు నడుమ ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా, పలుచోట్ల సిబ్బంది కారణంగా నెమ్మదిగా ప్రారంభం అయ్యాయి. అలాగే ఈవీఎంలు కూడా మొరాయించాయి. బుడిరికంచరాంలో 155 పోలింగ్ కేంద్రంలో సుమారు గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం అయింది. ఉదయం 7గంటలకే పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లు బారులు తీరారు. తరువాత ఎండ కారణంగా పోలింగ్ తగ్గగా మరో కొద్దీ గంటల్లోనే కిటకిటలాడాయి. వలస ఓటర్లు ఎక్కువగా తీసుకు రావడంలో ఇరుపార్టీలుచొరవను చూపించాయి. పిల్లలవలసలో పాఠశాలలోని పోలింగ్ కేంద్రానికి ఇరుకైన సందు వలన ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వృద్ధులను, వికలాంగులను ఇరుపార్టీలు వారు ప్రత్యేక వాహనాలు ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

పలు పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 6 గంటలు తరువాత కూడా ఓటర్లు బారులు తీరడంతో సమయం ముగిసి నప్పటికీ పోలింగ్ను సిబ్బంది కొనసా గించాల్సి వచ్చింది. పలు పోలింగ్ కేంద్రాలు బయట, లోపల తలెత్తిన వివాదాలు కారణంగా తోపులాటలు, ఘర్షణలు కొట్లాటలకు దారితీశాయి. రాపాకలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేయడంపై ఇరుపార్టీల మధ్య నెలకొన్న తోపులాటకు, ఘర్షణకు దారితీసింది. దీంతో పోలీసులు అక్కడకి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అలాగే పిల్లలవలస, లోలుగు, బురిడికంచరాం, కింతలి, తోలాపి, తదితర గ్రామాలలో స్వల్ప వివాదాలు కారణంగా తోపు లాటలు జరిగాయి. పోలీస్ సిబ్బంది లేకపోవడంతో సమాచారం అందినా వివాదాలు, ఘర్షణలు జరిగే ప్రాంతానికి పోలీసులు చేరుకోలేకపోయారు.

ఓటుహక్కు వినియోగించుకున్న అభ్యర్థులు... టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ స్వగ్రామం పెనుబర్తిలో తన ఓటుహక్కును వినియోగించు కున్నారు. అలాగే స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ తన స్వగ్రామం వి.ఆర్. గూడెంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను వైసిపి అభ్యర్థి తమ్మినేని సీతారాం, టిడిపి అభ్యర్థి కూన రవికుమార్, స్వతంత అభ్యర్థి సువ్వారి గాంధీతో పాటు, వారి కుటుంబ సభ్యులు పోలింగ్ జరిగిన తీరును పరిశీలించారు.